***RELEASED FROM***

***CPI(M) state office***

H.No. 27-30-3, CPI(M) State Committee Office

Akulavari Street, Governor Pet, Vijayawada -2

☎ 0866 - 2577202

E-mail: cpimap@gmail.com

**- వామపక్ష పార్టీలు**

**ప్రచురణార్థం/ ప్రసారార్థం:** **విజయవాడ,**

**తేది : అక్టోబరు 1, 2016.**

## పోలీసుల నిర్బంధానికి ఖండన

పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రాంతంలో తీవ్రకాలుష్యం సృష్టించే మెగా ఫుడ్‌పార్క్ నిర్మాణానికి వ్యతిరేకంగా గత కొద్ది మాసాలుగా జరుగుతున్న ఆందోళనకు సంఘీభావంగా పాల్గొనడానికి వెళ్లిన అఖిలపక్ష నాయకులపై పోలీసులు దౌర్జన్యం చేసి అరెస్టు చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి.

నిరసన కార్యక్రమానికి అనుమతిస్తామని చెప్పిన పోలీసులు ఈ రోజు కార్యక్రమాన్ని విచ్ఛిన్నం చేయడానికి ఎక్కడికక్కడ ప్రజలను అడ్డుకొని అరెస్టులు చేయడం అక్రమం. భీమవరంలోని ప్రకాశం చౌక్ దగ్గర సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధు, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి జె.వి.సత్యనారాయణమూర్తి, సిపిఐ యం.యల్.(న్యూడెమొక్రసీ) నాయకులు ఎం.దానవరప్రసాద్, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ భీమవరం మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ జి.తాతరాజు, కౌన్సిలర్ బి.సాయి, సిపిఎం జిల్లా కార్యదర్శి బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు చింతకాయల బాబూరావు, సిపిఐ జిల్లా సహాయకార్యదర్శి డి.వెంకటేశ్వరరావు, సిపిఐ యం.యల్ (న్యూడెమొక్రసి) నాయకులు ఎస్.రాఘవులు, ఐద్వా నాయకులు బి.సత్యవతి, డి.పద్మ తదితరులను అరెస్టు చేశారు. శాంతియుతంగా ఆందోళన చేయడానికి ప్రయత్నించిన నేతలను దౌర్జన్యంగా అరెస్టు చేశారు. భీమవరం వన్‌టౌన్ ఎస్.ఐ. కె.సుధాకర్‌రెడ్డి, ఇతర పోలీసులు నాయకులను బూతులు తిడుతూ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి పి.మధుపై పొట్టమీద, ముఖం మీద దాడి చేయడం అత్యంత దుర్మార్గం. దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నాయి. నాయకులపై దౌర్జన్యం చేసిన ఎస్.ఐ. కె.సుధాకర్‌రెడ్డి తదితరులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. ప్రజాతంత్రవాదులు, మేధావులు ప్రభుత్వ నిర్బంధ చర్యలను ఖండించాలని కోరుతున్నాయి. ఈ నిర్బంధ చర్యలకు వ్యతిరేకంగా నిరసనలు తెలపాలని వామపక్షాలు పిలుపునిస్తున్నాయి.

## <u>తిరుపతిలో అక్రమ అరెస్టులకు ఖండన</u>

తిరుపతిలో కేంద్రమంత్రి వెంకయ్యనాయుడు పర్యటన సందర్భంగా పోలీసులు అర్ధరాత్రి వామపక్ష నాయకుల ఇళ్లపై పడి దొంగలను, రౌడీలను అరెస్టు చేసినట్లు అర్ధనగ్నంగా తీసుకువెళ్లి అక్రమంగా నిర్బంధించారు. అరెస్టులపై నిరసన తెలియజేస్తున్న కార్యకర్తలను కూడా అరెస్టు చేయడాన్ని వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. అరెస్టు చేసిన వారందరినీ వెంటనే విడుదల చేయాలని వామపక్షాలు డిమాండ్ చేస్తున్నాయి.

| | | |
|---|---|---|
| **(కె.రామకృష్ణ)**<br>సిపిఐ | **(వై.వెంకటేశ్వరరావు)**<br>సిపిఐ(యం) | **(వై.సాంబశివరావు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ |
| **(గుర్రం విజయకుమార్)**<br>సిపిఐ(యంఎల్) | **(యం.వెంకటరెడ్డి)**<br>యంసిపిఐ(యు) | **(ఎన్.మూర్తి)**<br>సిపిఐ(యంఎల్)లిబరేషన్ |

| | | | |
|---|---|---|---|
| **(చిట్టిపాటి వెంకటేశ్వర్లు)**<br>సిపిఐ(యంఎల్) న్యూడెమోక్రసీ | **(బి.ఎస్ అమర్ నాథ్)**<br>యస్‌యుసిఐ(సి) | **(పి.వి.సుందరరామరాజు)**<br>ఫార్వర్డ్‌బ్లాక్ | **(జానకి రాములు)**<br>రివల్యూషనరీ సోషలిస్టుపార్టీ |